ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY


108 కాల్ సెంటర్‌లో ఉద్యోగ అవకాశాలు

మేడ్చల్ టౌన్, ఆగస్టు 8 : ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సంస్థకు చెందిన 108 కాల్‌సెంటర్‌లో పని చేయడానికి ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్, నాన్ గ్రాడ్యుయేట్ విద్యార్హత గల వారు నగరంలోని వెంగళ్‌రావు నగర్‌లోని తమ ఆఫీస్‌లో 9వ తేదీ నుంచి 31 వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లతో పాటు జిరాక్స్ సెట్‌ను తీసుకు రావాలని కోరారు.



జోరుగా వరినాట్లు

జిల్లా వ్యాప్తంగా వానాకాలం వరిసాగు జోరందుకుంది. రోజూ వర్షాలు పడుతుండడంతో రైతులు పొలాలు దున్ని నాట్లకు సిద్ధం చేశారు. బషీరాబాద్ మండలం మైల్వార్, నీళ్లపల్లి, కాశీంపూర్, నవాల్గ, నవాంద్గీ, దామర్‌చెడ్, గిరిజన తండాలలో పొలం పనుల్లో రైతులు, కూలీలు బిజీబిజీగా కనిపిస్తున్నారు. ఇప్పటికే నాట్లు వేసిన రైతులు మొక్క బలంగా పెరిగేందుకు మందులు చల్లే పనుల్లో నిమగ్నమయ్యారు.

బషీరాబాద్, ఆగస్టు 8



ప్రమాదకరంగా ప్రయాణం

ఆర్టీసీ బస్సు ప్రయాణం అంటేనే విద్యార్థులు జంకుతున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా అందుకు అవసరమైన బస్సుల సంఖ్యను పెంచడంలో మాత్రం విఫలమైంది. సరిపడా బస్సులు లేక పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు నిత్య నరకం చూస్తున్నారు. గురువారం వికారాబాద్ పట్టణం నుంచి కోట్‌పల్లి వెళ్లే బస్సు కిక్కిరిసిపోవడంతో విద్యార్థులు ఫుట్‌బోర్డులో ఇలా వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సరిపడా బస్సుల సంఖ్యను పెంచి విద్యార్థుల కష్టాలను తీర్చాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

వికారాబాద్, ఆగస్టు 8

తూకంలో తేడా వస్తే చర్యలు

- పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్
- మేడ్చల్ ఎంఎల్ఎస్ పాయింట్ తనిఖీ



ఎంఎల్ఎస్ పాయింట్‌ను తనిఖీ చేస్తున్న పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్

మేడ్చల్ ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం బస్తాల్లో తరుగు వస్తే కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్ హెచ్చరించారు. 'రేషన్ బియ్యం బస్తాల్లో తరుగు' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఆయన గురువారం మేడ్చల్ ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పాయింట్ పరిధిలోని డీలర్లను పిలిపించుకుని సమస్యలపై ఆరా తీశారు. తూకంలో తేడాలు రాకుండా చూడాలని ఆదేశించారు. డీలర్లు కూడా తూకం సరిగా ఉంటేనే వేలి ముద్ర వేయాలని సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. రేషన్ బియ్యం పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరిగినా సహించేది లేదని హెచ్చరించారు.

వీధికుక్కల నియంత్రణపై ప్రచారం చేయాలి

- మేడ్చల్- వికారాబాద్ జిల్లాల ప్రత్యేకాధికారి జాన్‌శ్యాంసన్



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి జాన్‌శ్యాంసన్

తాండూరు, ఆగస్టు 8: వీధి కుక్కల బెడద నియంత్రణలో తీసుకోవాల్సిన చర్యలపై కరపత్రాలతో ప్రచారం చేపట్టాలని 'స్వచ్ఛదనం- పచ్చదనం' మేడ్చల్ - వికారాబాద్ జిల్లాల ప్రత్యేకాధికారి జాన్‌శ్యాంసన్ సూచించారు. గురువారం తాండూరు మున్సిపాలిటీలో పర్యటించిన అనంతరం అధికారులు, వార్డు ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది ఆర్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షకాలం వ్యాధులు ప్రబలే అవకాశము ఉన్నందున పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మొక్కలను పెట్టడమే కాకుండా వాటిని సంరక్షించాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్ మాట్లాడుతూ వార్డులలో ప్రస్తుతం చేస్తున్న ఐదు రోజుల కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ విక్రం సింహారెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి, టీఎంసీ రాజేంద్ర ప్రసాద్, ఇన్‌చార్జి ఆర్‌ఐ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



రింగ్ తిరిగేనా?

ప్రతిపాదనలకే పరిమితమైన వికారాబాద్ రింగ్‌రోడ్డు

వికారాబాద్ రింగ్ రోడ్డు కల ఏళ్లయినా కలగానే మిగిలిపోయింది. పదిహేనేళ్లుగా ప్రతిపాదనలకే పరిమితమైంది. పట్టణంలో ట్రాఫిక్, కాలుష్య సమస్య రోజురోజుకు పెరుగుతున్నా రింగ్‌రోడ్డు ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి రావడం లేదు. పది కిలోమీటర్ల పరిధిలో తక్కువ భూ సేకరణ చేసేలా అధికారులు ప్రతిపాదనలు పంపినా స్పందన కరువైంది. స్థానిక ఎమ్మెల్యే, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవ తీసుకొని సీఎం దృష్టికి తీసుకెళ్లి ఇప్పుడైనా అనుమతి మంజూరు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

- పదిహేనేళ్లుగా కార్యరూపం దాల్చని దుస్థితి
- తక్కువ భూసేకరణ ఉండేలా ప్రతిపాదనలు
- పట్టణంలో పెరిగిన ట్రాఫిక్, కాలుష్య సమస్య
- అయినా గ్రీన్ సిగ్నల్ ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం
- స్పీకర్ ప్రసాద్‌కుమార్ చొరవపైనే ఆశలు

వికారాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లా కేంద్రం చుట్టూ ప్రతిపాదించిన రింగ్ రోడ్డు ప్రతిపాదనలకే పరిమితమవుతోంది. రింగ్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వానికి పలుమార్లు ప్రతిపాదనలు పంపించినా స్పందన కరువైంది. పెరుగుతున్న వాహనాల రాకపోకల దృష్ట్యా వికారాబాద్ చుట్టూ రింగ్ రోడ్డు నిర్మించాలని ప్రజలు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. అయినా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో ప్రతిపాదనలకే పరిమితమవుతోంది.

పలుమార్లు ప్రతిపాదనలు

కొత్త జిల్లాలు ఏర్పాటైన తర్వాత ప్రతీ జిల్లా కేంద్రం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడతామని ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. వికారాబాద్ పట్టణానికి రింగ్ రోడ్డు మంజూరు చేయాలంటూ మాజీ ఎమ్మెల్యేలు సంజీవరావు, డాక్టర్ మెతుకు ఆనంద్ గత ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినా ఫలితం లేకపోయింది. వికారాబాద్ చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ఆర్అండ్‌బీ అధికారులు పలుమార్లు ప్రతిపాదనలు రూపొందించి గత ప్రభుత్వానికి పంపించినా ఫలితం లేకపోయింది.

పది కిలోమీటర్ల రేడియస్‌తో

ఇంతకు ముందు ప్రతిపాదించినట్లుగా మన్నెగూడ నుంచి మీర్జాపూర్, పీరంపల్లి, చించల్‌పేట్, పెండ్లిమడుగు, మూలమడ, నారాయణపూర్, బంగారు మైసమ్మ దేవాలయం, అత్తెల్లి, కొంపల్లి, గిరిగెట్‌పల్లి, అనంతగిరిపల్లి, జైదుపల్లి, గోధుమగూడ, బూర్గుపల్లి, గుడుపల్లి, దామగుండం, పూడూరు మీదుగా కాకుండా వికారాబాద్ జిల్లా కేంద్రం నుంచి చుట్టూ పది కిలోమీటర్ల రేడియస్ ఉండే విధంగా రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తే భవిష్యత్తు కాలానికి అనుగుణంగా ఉంటుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. రింగ్ రోడ్డు ఏర్పాటైతే భారీ వాహనాలే కాకుండా వికారాబాద్ మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు కూడా పట్టణంలోకి ప్రవేశించకుండానే బయటి నుంచి వెళ్లడానికి అవకాశం ఏర్పడుతుంది.

పట్టణంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్య

వికారాబాద్ పట్టణం చుట్టూ మూడు వైపులా రైలు పట్టాలు ఉండడం వల్ల పట్టణాభివృద్ధికి అడ్డంకిగా మారింది. జిల్లాలో పట్టణీకరణ విషయానికి వస్తే తాండూరు, పరిగితో పోలిస్తే వికారాబాద్ వెనకబడింది. తాండూరు, సదాశివపేట, హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతోంది. ట్రాఫిక్ సమస్యతో ప్రజలు, ముఖ్యంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాండూరు నుంచి సిమెంట్, నాపరాతి లోడ్లతో వెళ్లే వాహనాలతో ట్రాఫిక్ సమస్యతో పాటు కాలుష్య సమస్య కూడా ఉత్పన్నమవుతోంది. వికారాబాద్ మున్సిపాలిటీమాస్టర్ ప్లాన్‌లోనూ రింగ్ రోడ్డు ప్రతిపాదన ఉంది. శాటిలైట్ ప్రాజెక్టు పనుల్లో భాగంగా వికారాబాద్ చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం ప్రతిపాదించగా, మొదటి విడత పనులతోనే శాటిలైట్ సిటీ ప్రాజెక్టు రద్దవడంతో రింగ్ రోడ్డు కల సైతం సాకారం కాలేదు. భారీ వాహనాలు పట్టణంలోకి ప్రవేశించకుండా బయటి నుంచే వాటి గమ్యస్థానాలకు వెళ్లడానికి వీలుగా ఈ రింగ్ రోడ్డు ప్రతిపాదించారు.

తక్కువ భూసేకరణ చేసే విధంగా..

రింగ్ రోడ్డు నిర్మాణం జరిగితే వికారాబాద్ పట్టణం వేగంగా విస్తరించేందుకు అవకాశం ఏర్పడుతుంది. భారీ వాహనాలు పట్టణంలోకి రాకుండా బయటి నుంచే వెళ్లడం వల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు కాలుష్య సమస్య కూడా చాలా వరకు తప్పనుంది. రింగ్ రోడ్డు నిర్మాణానికి తక్కువ భూసేకరణ చేసే విధంగా ప్రతిపాదనలు రూపొందించారు. భూములు ఎక్కువగా కోల్పోయే విధంగా రోడ్డు నిర్మాణం చేపడితే సమస్యలు ఉత్పన్నమై పనులు చేపట్టడంలో జాప్యం జరిగే అవకాశం ఉంటుందని ఊహించిన అధికారులు తక్కువ విస్తీర్ణంలో భూసేకరణ జరిగే విధంగా ఈ రింగ్ రోడ్డు పనులు ప్రతిపాదించారు.

శాసనసభ స్పీకర్ చొరవ తీసుకోవాలి

రోడ్డు నిర్మాణం ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించి అవసరమైన నిధులను కేటాయించే విధంగా స్థానిక ఎమ్మెల్యే, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పదిహేనేళ్లుగా ప్రతిపాదనలకే పరిమితమైన ఈ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఆమోదం లభించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

కనుల పండువగా గోదా కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు, కార్యక్రమంలో భక్తులు

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 8 : ఉత్తర శ్రీవెల్లిపుత్తూర్‌గా పేరుగాంచిన మేడ్చల్ జిల్లా, ఘట్‌కేసర్ మండలం, ఎదులాబాద్‌లోని శ్రీ గోదాసమేత మన్నార్ రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం గోదాదేవి కల్యాణం కనులపండువగా జరిగింది. కల్యాణ మండపాన్ని మామిడి, అరటి తోరణాలు, బంతి పూలతో ప్రత్యేకంగా ఆలంకరించి స్వామివారి, అమ్మవార్ల విగ్రహాలను అందంగా ముస్తాబు చేశారు. ఆలయ పండితులు మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డికి సన్నాయి వాయిద్యాలతో స్వాగతం పలికారు. లోకకల్యాణం కోసమే గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్నట్లు వేదపండితులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం గరుడ సేవలో అమ్మవారిని, స్వామి వారిని ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఎంపీవో రవినాయక్, సీఐ సైదులు, గ్రామస్తులు బండారి శ్రీనివాస్‌గౌడ్, విశ్వనాథం, కందుల కుమార్, ఉదయ్‌కుమార్‌రెడ్డి, దర్మారెడ్డి, మెట్టు రమేష్, ఉప్పు లింగేశ్వర్‌రావు, రాజేందర్‌గౌడ్, నాగులపల్లి రమేశ్, మంకం రవి, గట్టగల్ల రవి, ప్రదీప్, రవీందర్ రెడ్డి, రూప్ సింగ్‌నాయక్, ఆలయ ధర్మకర్తలు టీపీ లక్ష్మణాచార్యులు, రాజగోపాలచార్యులు , సేషాచార్యులు, పురుషోత్తచార్యులు, రఘునాధాచార్యులు, పవనాచార్యులు, అచ్యుతాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



నామినేటెడ్ పదవులపై గంపెడాశలు

- త్వరలో ఆలయ కమిటీల ఏర్పాటు
- ఈ నెలలో మరిన్ని పోస్టుల భర్తీకి కసరత్తు
- జిల్లా, రాష్ట్ర స్థాయి పదవులకు తీవ్రపోటీ
- ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకుంటున్న నేతలు
- పని చేసిన వారికే అవకాశమంటున్న అధిష్ఠానం

తాండూరు, ఆగస్టు 8: సాధ్యమైనంత వేగంగా నామినేటెడ్ పోస్టుల భర్తీకి స్థానిక ఎమ్మెల్యే కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా తాండూరులో వ్యవసాయ మార్కెట్ కమిటీల నియామక ప్రక్రియను వేగంగా పూర్తి చేశారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపునకు పని చేసిన నేతలు, కార్యకర్తలకు ఈ పోస్టులు ఇవ్వడంలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నిర్ణయించారు. ఇప్పటికే తాండూరు ఏఎంసీగా చైర్మన్‌గా పట్లోళ్ల బాల్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా నర్సిరెడ్డి, బషీరాబాద్ ఏఎంసీ చైర్మన్‌గా మాధవరెడ్డి, వైస్ చైర్మన్‌గా చందర్, కోట్‌పల్లి ఏఎంసీ చైర్మన్‌గా అంజయ్య, వైస్‌చైర్మన్ నారాయణరెడ్డిలను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. దీంతో మిగితా నామినేటెడ్ పోస్టులపై స్థానిక నాయకుల నజర్ పడింది. దశాబ్దకాలంగా ప్రతిపక్షంలో ఉండి పోరాడిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పదవుల కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు.

ఆశావహుల ముమ్మర ప్రయత్నం

నామినేటెడ్ పదవులు ఎవరికి ఇవ్వాలనే అంశం స్థానిక ఎమ్మెల్యే పరిధిలో ఉండటంతో ఆయనను ప్రసన్నం చేసుకునేందుకు ఆశావహులు ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నారు. నిత్యం ఆయనకు టచ్‌లో ఉంటూ తమ కోరికలను అయనకు వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలో తనను ఎమ్మెల్యేగా గెలిపించుటలో కృషి చేసిన వారికి, తొమ్మిది ఏళ్లుగా పార్టీని నమ్ముకొని, గత ప్రభుత్వంపై పోరాడిన వారికే నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించే యోచనలో ఎమ్మెల్యే ఉన్నట్లు సమాచారం.

రాష్ట్ర స్థాయి పదవులకు డిమాండ్

కాంగ్రెస్ నాయకురాలు కల్వ సుజాత, సీనియర్ నాయకులు రమేశ్ మహరాజ్‌లకు రాష్ట్ర స్థాయి పదవులు దక్కాయి. దీంతో రాష్ట్ర స్థాయి పదవుల కోసం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సునిత సంపత్ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవిని బీసీ నాయకులు ఉత్తమ్‌చంద్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ జెడ్పీటీసీ, గిరిజన నాయకుడు ధారాసింగ్, సీనియర్ నాయకులు కరుణం పురుషోత్తం రావులు సైతం ప్రయత్నాల్లో బిజీగా ఉన్నారు. జిల్లా స్థాయి గ్రంథాలయ సంస్థ డైరెక్టర్, పదవులను ఆర్టీఐ డైరెక్టర్ పదవులను అధిక సంఖ్యలో నాయకులు ఆశిస్తున్నట్లు సమాచారం.

రెండో దశలో ఆలయ కమిటీలు..

నామినేటెడ్ పదవుల భర్తీలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే మార్కెట్ కమిటీ పదవుల పంపకం పూర్తి చేశారు. రెండో దశలో ఆలయాల కమిటీలను నియమించే పనిలో ఉన్నారు. త్వరలో భావిగిభద్రేశ్వర స్వామి, కాళికాదేవి, పోట్ల మహారాజ్, స్టేషన్ హనుమాన్ దేవాలయం, జుంటుపల్లి రామలింగేశ్వరస్వామి, కొత్లాపూర్ రేణుకా ఎల్లమ్మ దేవాలయం, నీళ్లపల్లి ఏకాంబర రామలింగేశ్వర స్వామి, బుగ్గరామ లింగేశ్వర స్వామి, నగరేశ్వ దేవాలయాలకు ఆలయ ధర్మకర్త మండళ్లను నియమించనున్నట్లు తెలుస్తోంది.

పాలిటెక్నిక్ కళాశాలలో 12న స్పాట్ కౌన్సెలింగ్

మేడ్చల్ టౌన్, ఆగస్టు 8: మేడ్చల్ పాలిటెక్నిక్‌లో చేరేందుకు ఈనెల 12న, స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అరుంధతి తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు 11వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 12న ఉదయం 10గంటల వరకు సర్టిఫికెట్లతో కళాశాలకు రావాలని సూచించారు.

కళాశాల సమస్యల పరిష్కారానికి కృషి

నవాబుపేట, ఆగస్టు 8: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని చేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్వర్‌స్వామి ఆధ్వర్యంలో అధ్యాపకులు ఎమ్మెల్యేను కలిసి సమస్యలను వివరించారు.

ఉపాధి నైపుణ్య శిక్షణకు ఒప్పందం



ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న కళాశాల కరస్పాండెంట్ భూపాల్‌రెడ్డి, రామ్మోహన్‌రావులు

మేడ్చల్ టౌన్, ఆగస్టు 8: గుండ్లపోచంపల్లి మున్సిపల్ కండ్లకోయ పరిధిలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల, విశాఖపట్నంకు చెందిన సీఎస్‌సీ అకాడమిలు ఉపాధి నైపుణ్య శిక్షణకు పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్‌స్కిల్స్ అండ్ కాంపిటెన్సీస్(సీఎస్‌సీ) సలహాదారు వై.రామ్మోహన్‌రావుతో ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాసుల రెడ్డిలు అవగాహన పత్రాలను మార్చుకున్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సాంకేతికతపై సి-డాక్, ఐఈఈఈ ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ఛైర్మన్ సీహెచ్.భూపాల్‌రెడ్డి, కరస్పాండెంట్ శ్రీశైలంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విస్తరణపై దృష్టి సారించాలి

ఘట్‌కేసర్, ఆగస్టు 8: పార్టీ నిర్మాణంపై కార్యకర్తలు దృష్టి సారించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి డీజీ సాయిలు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ ఆర్జీకేకాలనీలో గురువారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 14లో 2ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైతున్నదని అన్నారు. కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

జిల్లాలో 4.47లక్షల ఎకరాల్లో పంటల సాగు

- 73,071 మంది రైతులకు రుణ మాఫీ
- జిల్లా వ్యవసాయాధికారి గోపాల్


చింతామణిపట్నంలో పెసర చేనును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి గోపాల్

తాండూరు రూరల్, ఆగస్టు 8: జిల్లాలో 5.78లక్షల ఎకరాల సాధారణ సాగుకు ఇప్పటి వరకు 4.47లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయని జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ తెలిపారు. గురువారం చింతామణిపట్నంలో పొలాలను ఆయన పరిశీలించి క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారు. ఆయన మాట్లాడుతూ.. వానకాలంలో కంది, జొన్న, పెసర, మినుము, సోయాబీన్, వరి, పత్తి తదితర పంటలు వేశారన్నారు. పత్తి 2.41లక్షల ఎకరాలు, కంది 1.04లక్షల ఎకరాల్లో, వరి 42,916 ఎకరాల్లో, మొక్కజొన్న 29,871 ఎకరాలు, జొన్న 1,666 ఎకరాలు, పెసర 17,258 ఎకరాల్లో వేశారని తెలిపారు. వీటితో పాటు మినుము, సోయాబీన్, ఇతర పంటలు సాగుచేశారని వివరించారు. జిల్లాలో రెండు విడతల్లో కలిపి 73,071 మంది రైతులకు రూ.5.19కోట్ల రుణమాఫీ అయిందన్నారు. ఆయన వెంట రైతులు సాయిరెడ్డి, బాలకృష్ణయ్యగౌడ్ ఉన్నారు.

యూరియా, డీఏపీల కొరత లేదు

బషీరాబాద్: జిల్లాలో యూరియా, డీఏపీ ఎరువులకు కొరతలేదని డీఏవో గోపాల్ తెలిపారు. బషీరాబాద్(నవాంద్గీ) ప్యాక్స్‌ను ఆయన సందర్శించారు. సీఈవో బందెయ్యగౌడ్‌తో ఎరువుల నిల్వలపై ఆరా తీశారు. రైతులతో ఆయన మట్లాడుతూ రుణమాఫీ అయ్యిందా? అని అడిగారు. విలేకరులతో మట్లాడుతూ సొసైటీలు, ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా 9,949టన్నులు, డీఏపీ 1,341 టన్నుల నిల్వ ఉన్నాయని తెలిపారు. వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు యూరియా డిమాండ్ అధికంగా ఉందన్నారు. యూరియా దొరకదనే అనుమానంతో కొందరు రైతులు ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లడంతోనే కొన్నిచోట్ల తోటి రైతులకు యూరియా దొరకడం లేదని చెప్పారు. ఎరువుల సరఫరా నిరంతరం ప్రక్రియ అని, ఒక్కోసారి కొరత ఏర్పడినా రోజుల వ్యవధిలోనే సమకూరుస్తామని చెప్పారు. అవసరం ఉన్న మేరకే రైతులు ఎరువులను తీసుకెళ్లాలన్నారు. ఆయన వెంట ఏఈవో నవీన్‌కుమార్ ఉన్నారు.


గుమ్మడవెల్లి తండాలో సీత్లా వేడుక జరుపుకుంటున్న గిరిజనులు

ఉత్సాహంగా సీత్లా పండగ

కందుకూరు, ఆగస్టు 8 : మండలంలోని గుమ్మడవెల్లితండాలో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గిరిజనులు సీత్లా పండుగను కనుల పండువగా జరుపుకున్నారు. తండాలో బోనాలను ఊరేగించి కులదైవానికి నైవేద్యం సమర్పించారు. పూజారి జగ్గునాయక్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పోతురాజుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు, స్థానికులు గణేష్‌నాయక్, శంకర్, సిద్ధార్థ్, లాలూ, చందర్, రాజు, హరిలాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చోరీల నివారణకు అప్రమత్తంగా ఉండాలి

మొయినాబాద్, ఆగస్టు 8: బంగారు నగల దుకాణాల్లో తరచూ చోరీలు జరుగుతున్న నేపథ్యంలో జ్యూవెలరీ షాపుల యజమానులు అప్రమత్తంగా ఉండాలని, దుకాలణాల వద్ద సీసీ కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని మొయినాబాద్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం బంగారం వ్యాపారులతో మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. తగిన రక్షణ చర్యలు తీసుకుంటేనే చోరీలను అరికట్టొచ్చన్నారు. సీసీ కెమెరాలను షాపు లోపల, బయట ఏర్పాటు చేసుకోవాలన్నారు. దుకాణం వద్ద వాచ్‌మ్యాన్‌ను పెట్టుకుంటే మరింత బాగుంటుందని చెప్పారు. వ్యాపారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఏ మాత్రం అనుమానం ఉన్నా అనుమానితులపై వెంటనే పోలీసులకు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు. బంగారం వ్యాపారులు కోరితే గస్తీ పెంచుతామని అన్నారు. సమావేశంలో బంగారం దుకాణదాల యజమానులు కృష్ణచారి, భాస్కర్, రాజేష్, రమేష్, సాగర్, సురేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి రామ మందిర్‌లో 'భగవత్ కథ'


ఎమ్మెల్యే శంకర్‌ను ఆహ్వానిస్తున్న రాజస్థానీ మిత్ర మండలి సభ్యులు

షాద్‌నగర్ అర్బన్, ఆగస్టు 8: ఈ నెల 11 నుంచి 17 వరకు షాద్‌నగర్ రామమందిర్‌లో భగవత్ కథ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని రాజస్థానీ మిత్రమండలి సభ్యులు జగదీష్‌శర్మ, కృష్ణజవార్ తెలిపారు. కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను గురువారం ఆహ్వానించారు. 11న ఉదయం 9గంటలకు గంజ్ గణేష్ మందిరం నుంచి రాజస్థానీ సేవాసంఘ్ ట్రస్ట్ భవనం వరకు చేపట్టే కలశయాత్రతో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. రోజు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 7గంటల వరకు నిర్వహించే కార్యక్రమాలకు భక్తులు తరలిరావాలని కోరారు.

'గ్రామాలను విలీనం చేయొద్దు'

శంకర్‌పల్లి, ఆగస్టు 8 : శంకర్‌పల్లి మండల పరిధిలోని మీర్జాగూడ, మియఖాన్‌గూడా, ఇంద్రారెడ్డినగర్ తదితర గ్రామాలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయకూడదని గ్రామస్తులు గురువారం చేవెళ్ల ఆర్డీవో సాయిరాంను కోరారు. ఈ మేరకు గురువారం ఆయా గ్రామాల ప్రజలు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామాలన జీహెచ్‌ఎంసీలో వీలినం చేస్తే ఆర్థికంగా నష్టపోతామని వాపోయారు. గ్రామ పంచాయతీగానే కొనసాగించాలని గ్రామస్తులు, పలువురు నాయకులు విన్నవించారు.

మేలు జాతి పశువులను ఎంచుకోవాలి

షాద్‌నగర్ రూరల్ ఆగస్టు 8 : పాడి రైతులు మేలు జాతి పశువులను ఎంచుకోవాలని, తద్వారా పాల ఉత్పత్తి పెరుగుతుందని హెరిటేజ్ సంస్థ జోనల్ హెడ్ సత్యనారాయణ తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలం విఠ్యాలలో గురువారం పశు పోషణ, పాల ఉత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించారు. హెరిటేజ్ సంస్థ అందిస్తున్న రైతు రుణాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోషక విలువలు కలిగిన దాణాను వినియోగించుకోవాలన్నారు. పాడి రైతులకు 2లక్షల ప్రమాద బీమా అందిస్తుందని తెలిపారు. పశువులకు అవసరమైన మందులు సబ్సిడీపై ఇస్తామని తెలిపారు. పశువులకు తప్పకుండా బీమా చేయించాలని సూచించారు. కార్యక్రమంలో రీజినల్ హెడ్ నర్సింగ్‌రావు, శ్రీనివాస్, వెంకటేషం, సందీప్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వ్యాధులు సోకకుండా పశువులకు టీకాలు వేయించాలి

ధారూరు, ఆగస్టు 8: వర్షాకాలంలో పశువులకు వ్యాధులు సోకకుండా టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పూర్ణచందర్‌రావు తెలిపారు. కేరెల్లి, ధారూరు పశువైద్యశాలలను గురువారం ఆయన తనిఖీ చేశారు. పశువైద్యశాలల రికార్డులను, స్టాక్ ఉన్న మందులను తనిఖీ చేసి, కుక్కలకు చేపట్టిన యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్‌ను పరిశీలించారు. ధారూరు పశువైద్యాధికారి డాక్టర్ శ్వేత, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

21 నుంచి కట్టమైసమ్మ ఆలయంలో ప్రతిష్ఠాపనోత్సవాలు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న మొక్తాల వెంకటయ్య, నాయకులు

ఆమనగల్లు, ఆగస్టు 8: ఆమనగల్లు పట్టణంలోని సుర సముద్రం చెరువు కట్టపై గల శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో ఈనెల 21 నుంచి 23 వరకు విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మొక్తాల వెంకటయ్య తెలిపారు. గురువారం విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవ ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. మొక్తాల వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు, పలువురు పట్టణ నాయకులు పాల్గొన్నారు. ఉత్సవాల కరపత్రాలు, వాల్‌పోస్టర్లను మాజీ పీఏసీఎస్ చైర్మన్ తల్లోజు వెంకటయ్య, మత్స్యకార సంఘం అధ్యక్షుడు ఎర్రవోలు యాదయ్య, ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి వెంకటయ్య ఆవిష్కరించారు.

రాడార్ స్టేషన్ స్థాపన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

వికారాబాద్, ఆగస్టు 8: దామగుండం అటవీ ప్రాంతంలో రాడార్ స్టేషన్ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పీవోడబ్ల్యూ జిల్లా కన్వీనర్ గీత, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మల్లేశ్ కోరారు. గురువారం వారు అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దామగుండం అడవిలో 2,900 ఎకరాలను రాడార్ స్టేషన్ వీఎల్ఎఫ్ నిర్మాణానికి కేటాయించారన్నారు. ఇందుకు అడవిలో 12లక్షల వృక్షాలను తొలగించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు. ప్రభుత్వం మొక్కలు నాటి పెంచాలని పిలుపునివ్వడం సంతోషకరమే గానీ, ప్రాజెక్టుల పేరుతో ఔషధ గుణ మొక్కలను తొలగించడం బాధాకరం అన్నారు. వీఎల్ఎఫ్ వల్ల 60 నుంచి 70కిలో మీటర్ల మేర రేడియేషన్ ప్రభావం ఉంటుందన్నారు. దీంతో వికారాబాద్ జిల్లా భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. ఈ ప్రాంతంలో నేవీ రాడార్ స్టేషన్‌కు ప్రభుత్వం ఇప్పటి వరకు ఇచ్చిన అనుమతులన్నీ రద్దు చేసి దామగుండం అటవీ ప్రాంతాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో దామగుండం అటవీ ప్రాంత వాసి సత్యానందస్వామి, ఏఐకేఎంఎస్ నాయకులు రాములు, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, పీవోడబ్ల్యూ నాయకురాలు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిగా శివశంకర్


నియామక పత్రం అందిస్తున్న జ్ఞానేశ్వర్

షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 8: బీజేపీ ఎస్సీ మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా ఫరూఖ్‌నగర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన శివశంకర్ నియమితులైనారు. మోర్చా జిల్లా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్ గురువారం మొయినాబాద్‌లో జరిగిన ఎస్సీ మోర్చా సమావేశంలో నియామక పత్రం అందించారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభుడు ఎంకనొళ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

నరికిన చోటే మొక్కలు నాటాలి

ఇటీవల హైకోర్టు వినూత్న తీర్పు ● జిల్లాలో అటవీ ఆక్రమణదారుల్లో గుబులు

వికారాబాద్, ఆగస్టు 8: అడవుల్లో చెట్లను నరికితే అక్కడ వాటిని నరికిన వ్యక్తులే కచ్చితంగా మొక్కలు నాటి అటవీ ప్రాంతాన్ని పునరుద్ధరించాలంటూ ఆగస్టు రెండున హైకోర్టు తీర్పునిచ్చింది. సామాజిక సంపదైన అటవీ ప్రాంతాలను వ్యక్తిగత అవసరాలకు ఆక్రమించుకోవడం తీవ్రమైన నేరంగా హైకోర్టు పరిగణించింది. మంచిర్యాల జిల్లాలోని జిల్లల మండలంలో అటవీ భూములు అన్యాక్రాంతమయ్యాయనే కేసులో కోర్టు ఈ మేరకు తీర్పును వెలువరించింది. ఆక్రమణకు గురైన అటవీ భూములను స్వాధీనం చేసుకొని ఆక్రమించిన వారు ఎంతటి వారైనా వారితో మొక్కలు నాటాల్సిందేనని కోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో అటవీ భూముల ఆక్రమణదారులకు చెమటలు పడుతున్నాయి. జిల్లాలో ఎక్కువగా కుల్కచర్ల, ధారూరు, బంట్వారం మండలాల్లోని అటవీ ప్రాంతాలు నరికితేవకు గురవుతున్నాయి. అడవిలోని చెట్లు నరికి సాగు చేసుకుంటున్నారు. కోర్టు తీర్పుతో ఇకపై చెట్ల జోలికి పోవాలంటే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ మేరకు ప్రభుత్వం, అధికారులు అటవీ రక్షణకు కఠిన చర్యలు తీసుకునే వీలు కలిగింది. జిల్లాలో ఇప్పటికే అన్యాక్రాంతమైన అటవీ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని తిరిగి అటవీ ప్రాంతాన్ని పరిరక్షిస్తుందా? లేదా అనేది చూడాల్సిన అంశం. అధికారులు అటవీ ఆక్రమనదారులను గుర్తించి మొక్కలు నాటిస్తారా? లేదా అనేది చర్చనీయాంశంగా మారింది. కోర్టు తీర్పుతో అటవీ పరిరక్షణకు పటిష్ఠచర్యలు తీసుకునే అవకాశాలున్నాయి.

పనులు నాణ్యతగా చేయాలి


తోర్మామిడిలో నర్సరీని పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ

బంట్వారం, ఆగస్టు 8: చేసే ప్రతీ పనిని నాణ్యతగా చేయాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తోర్మామిడి, బస్వాపూర్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామాల్లోని పల్లె ప్రకృతి వనాలు, కంపోస్ట్‌షెడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చేసే ప్రతీ పనిని అంకితభావంతో పనిచేస్తేనే మంచి ఫలితాలొస్తాయన్నారు. గతంలో నాటిన మొక్కలు వృక్షాలుగా మారి పచ్చదనం చేకూరిందన్నారు. ఇలాంటి పనుల వల్లే ఉద్యోగులు సేవలు, పేర్లు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. కార్యక్రమంలో డీపీవో జయసుధ, డీఎల్పీవో సంధ్యారాణి, ఎంపీడీవో రాములు, ఎంపీవో నాగరాజ్, ఏపీఎం సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు స్వప్న, అరుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


కేశంపేట డీసీఎంఎస్ కేంద్రంలో ఎరువులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి

రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

కేశంపేట, ఆగస్టు 8: రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని ఎరువులు, విత్తనాలు దుకాణాల యజమానులకు జిల్లా వ్యవసాధికారి గీతారెడ్డి ఆదేశించారు. గురువారం కేశంపేట మండల కేంద్రంలోని డీసీఎంఎస్ ఎరువుల గోదాంతో పాటు పలు ఫర్టిలైజర్ షాపులను ఆమె పరిశీలించారు దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించి, నిల్వలను చెక్ చేశారు. అవసరం ఉన్న ఎరువులను ఎప్పటికప్పుడు తెప్పించుకోవాలన్నారు. అలాగే కేశంపేట మండలంలో మొక్కజొన్న పంటలో కత్తెరపురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, రైతులు మందులను పిచికారి చేయాలని సూచించారు. వ్యవసాయాధికారుల సూచనలు పాటించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. డీఏవో వెంట కేశంపేట మండల వ్యవసాధికారి శిరీష తదితరులు పాల్గొన్నారు.

రేపు తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం

హాజరుకానున్న మంత్రి జూపల్లి కృష్ణారావు


ఏర్పాట్లను పరిశీలిస్తున్న గూడూరు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు

కడ్తాల్, ఆగస్టు 8: కడ్తాల్ తహసీల్దార్ కార్యాలయ భవనం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. శనివారం భవనాన్ని ప్రారంభిస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం తెలిపారు. కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీలు, కలెక్టర్, రెవెన్యూ అధికారులు హాజరవుతారని తహసీల్దార్ పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

వేంకటేశ్వరాలయ స్వాగత తోరణం ...

తలకొండపల్లి: దేవుని పడకల్ వేంకటేశ్వరస్వామి ఆలయ ముఖద్వార నిర్మాణం పూర్తైంది. ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నారు. కడ్తాల్-తలకొండపల్లి రహదారి నుంచి దేవుని పడకల్ గేటు రోడ్డులో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి తన తండ్రి రాంరెడ్డి జ్ఞాపకార్థం రూ.25లక్షలతో ఆలయాన్ని, ఆర్చ్‌ను నిర్మించారు. మంత్రి జూపల్లి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు నారాయణరెడ్డి, వంశీకృష్ణ, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డిలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ సుష్మామహేందర్‌రెడ్డి

శంషాబాద్, ఆగస్టు 8 : మున్సిపల్ కేంద్రంలోని 22వ వార్డులో గురువారం చైర్‌పర్సన్ సుష్మామహేందర్‌రెడ్డి సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల్లో ఇప్పటి వరకు చాలా వరకు రోడ్లు నిర్మించామన్నారు. మిగిలిన రోడ్లను త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. 21, 22వ వార్డుల్లో రూ.25లక్షలతో రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. కౌన్సిలర్లు అజయ్, శ్రీకాంత్‌యాదవ్ స్థానిక నాయకులు దూడల వెంకటేశ్‌గౌడ్ మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణమున్నంత వరకు ప్రజాసేవ చేస్తా

- ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి


రావల్‌కోల్‌లో గంగపుత్ర సంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ టౌన్, ఆగస్టు 8: తన కంఠంలో ప్రాణమున్నంత వరకు ప్రజాసేవ చేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం రావల్‌కోల్‌లో గంగపుత్ర సంఘం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి కొన్నేళ్లుగా ఎనలేని కృషిచేశానని తెలిపారు. ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీ లైన్లు, మంచి నీటి ట్యాంకులు, వీధి దీపాలు ఏర్పాటు తదితర పనులు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించామన్నారు. మంత్రిగా ఉన్న నాడు గ్రామాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించానన్నారు. తనపై నమ్మకంతో ప్రజలు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవ చేస్తానని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలను సమస్యల్లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. రావల్‌కోల్ గంగపుత్రులు భవనాన్ని ఏర్పాటు చేసుకోవటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్, మాజీ సర్పంచ్ మహేందర్ పాల్గొన్నారు.

కీసర పీహెచ్‌సీని సందర్శించిన తమిళనాడు బృందం


పీహెచ్‌సీలో తమిళనాడు ఆరోగ్య శాఖ అధికారులు

కీసర, ఆగస్టు 8: కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఆరోగ్యశాఖ అధికారుల బృందం గురువారం సందర్శించారు. ఈ మేరకు రోజువారీగా ఆ సెంటర్‌కు వచ్చే రోగుల వివరాలు, రోగుల సంరక్షణ, వారికి ఆహార ఏర్పాట్లు, ప్రాథమిక సంరక్షణపై రోగుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పీహెచ్‌సీ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత, పారిశుధ్యం పట్ల చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగుల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. మందుల పంపిణీ, నిల్వ, కొరత ఉన్న మందులకు, ప్రత్యామ్నాయ మార్గాలు ఏ విధంగా చేపడుతున్నారని జిల్లా వైద్యాధికారి రఘునందన్ స్వామిను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సేకరించిన వివరాలను తమ రాష్ట్ర ఉన్నత అధికారులకు నివేదిక ద్వారా అందజేస్తామని తమిళనాడు అధికారుల బృందం తెలిపింది. కార్యక్రమంలో డాక్టర్లు సత్యవతి, సరస్వతీ, మల్లీశ్వరి, సౌందర్యలత, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించం

మేడ్చల్ టౌన్, ఆగస్టు 8: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు, గంజాయి, రేషన్ బియ్యం అక్రమ తరలింపు వంటి చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని ఎస్ఓటీ, మేడ్చల్ పీఎస్ పట్టుకుని 175క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. లారీ డ్రైవర్ రాజశేకర్‌ను రిమాండ్‌కు తరలించామని, గజ్వేల్‌కు చెందిన రత్నాకర్, ఎల్బీనగర్‌కు చెందిన ఫయాజ్‌ల పై కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్వోటీ పోలీసులు పాల్గొన్నారు.

'తాండూరు పట్టణాభివృద్ధికి ప్రణాళిక'

తాండూరు/బషీరాబాద్: ఆగస్టు 8: తాండూరులోని సమస్యలన్నింటినీ దశల వారీగా పరిష్కరించేందుకు ప్రణాళికతో ముందుకువెళ్తున్నామని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో 197మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం 8వ వార్డులో పార్క్ కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ స్వప్న, డీసీసీబీ డైరెక్టర్ రవీందర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ ధారాసింగ్, ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, కమిషనర్ విక్రంసింహారెడ్డి, కౌన్సిలర్లు నీరజాబాల్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, లలిత, రవిరాజు, రామకృష్ణ(రాము), వెంకన్నగౌడ్, ఖీంసింగ్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో బషీరాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు నర్సిరెడ్డి, పి.కాశిరెడ్డి, శేరి జనార్ధన్‌రెడ్డి, వాల్మీకి నరేష్, మునీర్ పాల్గొన్నారు.

దైవ కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదం


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు 8: దైవ కార్యక్రమాలు సమాజ శాంతి స్థాపనకు, మానవాళి సన్మార్గానికి దోహదపడుతాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆకుతోటపల్లిపల్లిలో రజక సంఘం మడేలేశ్వర మహాదేవస్వామి ఆలయాన్ని నిర్మించింది. ఈ నెల 19న విగ్రహప్రతిష్ఠ నిర్వహిస్తున్నారు. దీని కోసం రూపొందించిన కరపత్రాలు, పోస్టర్లను గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ చైర్మన్ మల్లేశ్, సంఘం అధ్యక్షుడు రామచంద్రయ్య, వేణు, రామచంద్రయ్య, యాదయ్య, వెంకటయ్య, కానుగుల రాములు, శ్రీను, శేఖర్, తదితరులు ఉన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం పకడ్బందీగా నిర్వహించాలి



తాండూరు: మొక్క నాటుతున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

తాండూరు, ఆగస్టు 8: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, కౌన్సిలర్లు వెంకన్న గౌడ్, ప్రభాకర్ గౌడ్, నీరజాబాల్‌రెడ్డి, రవిరాజు,బొంబిర, ప్రవీణ్ గౌడ్, కమిషనర్ విక్రం సింహారెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి, డీఈఈ ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

తాండూరు రూరల్: మండలంలోని అటవీ క్షేత్రంలో అటవీశాఖ అధికారులు తాండూరు మండల పరిషత్ అధికారులు, మండల ప్రజాప్రతినిధుల సమక్షంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం అక్కడే ఉన్న తాండూరు ఫారెస్ట్ రేంజ్ ఇన్‌చార్జీ అధికారి రాజేందర్‌తో తాండూరు అర్బన్ పార్కును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆదేశించారు. త్వరలోనే మరికొంత నిధులు కేటాయించి ట్రాక్ కార్బన్ వాల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తారాసింగ్, ఎస్.రవీందర్‌గౌడ్, బాల్‌రెడ్డి, వడ్డె శ్రీనివాస్, ఎంపీడీవో విశ్వప్రసాద్, తహసీల్దార్ తారాసింగ్ పాల్గొన్నారు.

యాలాల: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రోడ్డు పక్కన మొక్కలు నాటారు. హాస్టల్ విద్యార్థులు అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ అంజయ్య, సిద్రాల శ్రీనివాస్, అక్బర్ బాబా, ఎంపీడీఓ పుష్పలీల, నాయకులు పాల్గొన్నారు.

పెద్దేముల్: గొట్లపల్లి మోడల్‌స్కూల్, గిర్మాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మొక్కలు నాటారు. అనంతరం మోడల్‌స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని సూచించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, ఎంపీడీవో జర్నప్ప, తహసీల్దార్ కిషన్, నాయకులు పాల్గొన్నారు.

బషీరాబాద్: మండలంలోని గొట్టిగఖుర్దు, నవాల్గలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలను నాటి నీరుపోశారు. ఈ కార్యక్రమంలో నవాంద్గీ పీఏసీఎస్ చైర్మన్ ఎ.వెంకట్‌రాంరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, చందర్‌నాయక్, గొట్టిగశ్రీనివాస్‌రెడ్డి, రామునాయక్, విష్ణువర్ధన్‌రెడ్డి, పార్వతిదేవి, నర్సిరెడ్డి, పి.కాశీరెడ్డి పాల్గొన్నారు.

వికారాబాద్: విద్యార్థుల ఆరోగ్యం పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీడీఎంఏ అడిషనల్ డైరెక్టర్ శ్యామ్సున్ అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్‌తో కలిసి వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు సంఘం లక్ష్మీబాయి పాఠశాలలోఓ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిగి: స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పరిగిలోని న్యామత్‌నగర్‌లోని యంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు గురువారం సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, మొక్కల పెంపకం అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్, కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్ వారాల రవీంద్ర చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

బొంరాస్‌పేట్: దుద్యాల మండలంలోని చిలుముల్‌మైలారం, చెట్టుపల్లితండాల్లో తహసీల్దార్, ప్రత్యేకాధికారి దానయ్య కార్యక్రమాన్ని పరిశీలించారు. కాలనీల్లో పంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. ఆశా, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో..

మేడ్చల్ టౌన్: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం వార్డు పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 23వ, వార్డు కౌన్సిలర్ కౌడె మహేష్ అవగాహన కల్పించారు.

ఘట్‌కేసర్: మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో గల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన స్వచ్ఛదనం-పచ్చద నంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ పాల్గొని మొక్కలు నాటారు. అదేవిధంగా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ, ఆర్జీకే కాలనీల్లో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాలలో కమిషనర్లు సాబేర్‌అలీ, నానావత్ రెడ్డియానాయక్ పాల్గొన్నారు.

కీసర రూరల్: నాగారం మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పలు కాలనీల్లో పర్యటించి అంటు వ్యాధులు నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం పశు సంవర్ధక శాఖ వైద్యుడు బలిరాం ఆధ్వర్యంలో కుక్కలకు అంటి రాబిస్ వ్యాక్సిన్(ఏఆర్‌వీ) వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేకాధికారి జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి రేవతి, కమిషనర్ రాజేందర్‌కుమార్, మల్లేష్‌యాదవ్, మేనేజర్ చంద్రశేఖర్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. దమ్మాయిగూడలో మున్సిపల్ కమిషనర్ నాగమణి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

మూడుచింతలపల్లి: స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ సీఈవో నీరజ ఎంపీడీవో వత్సలాదేవితో కలిసి గురువారం కొల్తూర్ గ్రామంలో పర్యటించి ఇంటింటి ఫీవర్ సర్వే, అంగన్‌వాడీ సెంటర్లను సందర్శించారు. కొల్తూర్‌లోని పోచమ్మ గుడి వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట నర్సింహారెడ్డి, పంచాయితీ కార్యదర్శి హర్షవర్ధన్, ఫీల్డ్ అసిస్టెంట్ హరి పాల్గొన్నరు.

కీసర: మండల పరిధి చీర్యాల్ గ్రామంలో మేడ్చల్ జిల్లా డీపీవో వెంకటయ్య పర్యటించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగహన కల్పించాలన్నారు. అదే విధంగా వీధి కుక్కల దాడుల నియంత్రణ పట్ల తీసుకోవాల్సిన చర్యల పట్ల సంబంధిత అధికారులతో ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి నారాయణ, జూనియర్ వెటర్నరీ వైద్యులు ప్రవీణ్ పాల్గొన్నారు.

శామీర్‌పేట్: తూంకుంట పరిధి దేవరయాంజాల్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో, దేవరయాంజాల్‌లోని జడ్పీఉన్నత పాఠశాల ఆవరణలో స్పెషలాఫీసర్ వాణి, మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ ఆధ్వర్యంలో మొక్కలను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ సునీత, మేనేజర్ శ్రావణ్‌కుమార్, ఆర్ఐ భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్‌కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మజీద్‌పూర్‌లో మండల స్పెషలాఫీసర్ సైదులు ఆధ్వర్యంలో నాల్గో రోజు స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు.



ఘట్‌కేసర్: కొండాపూర్‌లో మాట్లాడుతున్న చైర్ పర్సన్ ముల్లి పావని



వికారాబాద్: సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మంజులరమేష్



పరిగి: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్



కీసర: చీర్యాల్‌లో పర్యటిస్తున్న డీపీవో వెంకటయ్య

ఘనంగా తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, ఆగస్టు 8: సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంబేడ్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినం సందర్భంగా తిరుపతిరెడ్డి హైదరాబాద్‌లోని బసవతారకం ఆసుపత్రి దగ్గర పార్టీ నాయకులతో కలిసి అన్నదానం చేశారు. అదే విధంగా కాంగ్రెస్ పట్టణ వర్కింగ్‌ప్రెసిడెంట్ దాము ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తిరుపతిరెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, మాజీ సర్పంచ్‌లు సంజీవరెడ్డి, సయ్యద్ అంజద్, పకీరప్ప, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, నర్సన్‌గౌడ్ పాల్గొన్నారు.



తిరుపతిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వికారాబాద్: ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్మికులు

వికారాబాద్, ఆగస్టు 8: పెండింగ్ వేతనాలు చెల్లించి పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు కనీస వేతనం రూ. 9500 ఇవ్వడంతో పాటు రావాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తాండూరు రూరల్: పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. తాండూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారం సఫాయి సమ్మె పేరుతో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ.30వేలు అందిస్తూ ప్రమాదవశాత్తున మృతి చెందిన కార్మికులకు రూ.10లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, కిష్టప్ప, వెంకటప్ప, అంబరప్ప, మల్లేశం, వెంకటమ్మ, నర్సింహులు, హరీష్, షబ్బీర్, లక్ష్మప్ప, సాయిలు, సరస్వతి, శ్యామమ్మ పాల్గొన్నారు.

పరిగి: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం పరిగి పట్టణంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రీనివాస్, బందెయ్య, పెంటయ్య, ముజాహిద్, అంజయ్య, అర్జున్, నర్సిములు, అంజి, రాజు, వెంకటేశ్, నర్సింహులు, చెన్నయ్య, పరమేశ్, శివమ్మ, వెంకటమ్మ, సుక్కమ్మ, సత్యమ్మ పాల్గొన్నారు.

దౌల్తాబాద్: గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పంచాయతీ కార్మికులు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. దౌల్తాబాద్‌లో ట్రెయినీ కలెక్టర్, తహసీల్దార్ ఉమాహారతికి గురువారంవినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మ్యాతరి రాములు, గౌస్, సుమిత్ర, సాయమ్మ, రాములు, సాయిలు, వెంకటప్ప పాల్గొన్నారు.

బాబోయ్ కుక్కలు!



మోమిన్‌పేట్ పాత బస్టాండ్ దగ్గర కుక్కల గుంపు

మోమిన్‌పేట్, ఆగస్టు 8:మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వీధుల్లోకి వెళ్లాలంటే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కుక్కలు తరచూ స్థానికులపై దాడి చేస్తున్నాయని, నడుచుకుంటూ పాఠశాలకు వెళ్లే విద్యార్థుల వెంట పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని వాపోతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కొనసాగుతున్న భాగవత్ సప్తాహ జ్ఞానయజ్ఞం



ప్రవచనాలను వినిపిస్తున్న స్వామి భక్త సురేష్

తాండూరు, ఆగస్టు 8: తాండూరు శ్రీ గీతా సత్సంగ్ సేవా సమితి, పాండు రంగ దేవాలయ భక్తమండలి సంయుక్తంగా నిర్వహిస్తున్న శ్రీభాగావత్ సప్తారు జ్ఞానయజ్ఞం కొనసాగుతుంది. 4వ రోజు గురువారం మల్‌రెడ్డి పల్లి రోడ్డు మార్గంలోని పాండు రంగ దేవాలయంలో కొనసాగింది. పురాతనమైన భాగవత పురాణ ప్రవచానాలను భక్త సురేశ్ స్వామి ప్రవచనాన్ని భక్తులు వినిపించారు. ఈ నెల 11వ తేదీవరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది.

సంక్షిప్తంగా..

● **తాండూరు:** పట్టణంలో నెలకొన్న సమస్యలపై బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో, మున్సిపల్, తహసీల్దార్, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వినతిపత్రాలను సమర్పించారు. గొల్ల చెరువులోని ప్రభుత్వ భూమిని ప్రైవేట్ సర్వేనంబర్లు బై నంబర్లు చేసి కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం, భద్రేశ్వర్ పాల్గొన్నారు.

● **తాండూరు:** విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని కోరుతూ గురువారం యుఎస్ఎఫ్ఐ నాయకులు దీపక్‌రెడ్డి, సాయి చారీలు విద్యార్థులతో కలిసి ఆర్టీసీ అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించారు. 150 మంది విద్యార్థులు ఒకే బస్సులో ప్రయాణించడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ విద్యార్థి విభాగం వికారాబాద్ జిల్లా నాయకులు దీపక్ రెడ్డి, సాయి చారీలు ఉన్నారు.

● **బషీరాబాద్:** నవాల్గలోని జడ్పీ ఉన్నత పాఠశాలను బషీరాబాద్ ఎంపీడీవో గాలి యాదయ్య గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారనే దానిపై జీహెచ్‌ఎం జగదీశ్వర్‌ను ఆరా తీశారు. విద్యార్థుల హజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆయన వెంట ఈజీఎస్ ఈసీ నర్సింహరెడ్డి ఉన్నారు.

● **కులకచర్ల:** రాంనగర్ పంచాయతీ పరిధిలోని దీప్లానాయక్ తండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నవనీత, శారదా, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

● **కొడంగల్:** నాగుల చవితి సందర్భంగా కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.

● **తాండూరు రూరల్:** గోనూరు ప్రాథమిక పాఠశాలలో కొన్ని సంవత్సరాలపాటు పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గురువారం గ్రామస్తులు సమక్షంలో గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు సన్మానించారు. హెచ్‌ఎం అమృతమ్మ, ఉపాధ్యాయులు కవిత, రవికుమార్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు వారికి పాఠశాల ఆవరణలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవింద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయభాస్కర్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, చాకలి వెంకటయ్య, ఆనంద్‌రెడ్డి, మేతరి వెంకటయ్య, రామారావు, చంద్రప్ప ఉన్నారు.

● **మేడ్చల్ టౌన్:** జనగామ పోలీస్‌స్టేషన్‌లో మహిళా న్యాయవాది పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ బలవంతంగా స్టేషన్ నుంచి బయటికి పంపిన పోలీసులకు నిరసనగా గురువారం మేడ్చల్ కోర్టులో న్యాయవాదులు తమ విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లింగం, నరేందర్‌యాదవ్, ఆనంద్‌గౌడ్ ఉన్నారు.

● **బొంరాస్‌పేట్:** పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డిని డల్లాస్‌లో గట్టిగానితండాకు చెందిన ఎన్‌ఆర్‌ఐ తుకారం కేతావత్ కలిశారు. సీఎం రేవంత్‌రెడ్డిని తుకారం కేతావత్ స్వాగతం పలికారు.

● **దోమ:** బాలుర ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ భవనంపై రేకులు, టేకు కడ్డీలను శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

● **పరిగి:** జనగామ పోలీస్‌స్టేషన్‌లో న్యాయవాద దంపతులపై దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పరిగి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లింగం, నరేందర్‌యాదవ్, ఆనంద్ గౌడ్, బాలముకుందం, వెంకట్రాములు పాల్గొన్నారు.

● **పరిగి:** మిట్టకోడూరు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఉస్మాన్ అలీ అధ్యక్షతన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. 11 సంవత్సరాలుగా పాఠశాల హెచ్‌ఎంగా పనిచేసి బదిలీపై వెళ్లిన బస్వరాజ్, ఉపాధ్యాయులు వెంకటయ్య, మోమిన్‌ఖాన్, అరుణలను మాజీ ఎంపీటీసీలు జహెరాబీ, జహంగీర్, మాణిక్యం, మాజీ సర్పంచ్ జగదీశ్వర్, అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల నోడల్ అధికారి గోపాల్ పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

● **శామీర్‌పేట:** శామీర్‌పేట సెక్షన్ పరిధిలో తూంకుంట విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తూంకుంట పరిధిలోని ఆశ్రమం, ఎస్సీ కాలనీలో విద్యుత్ అంతరాయం ఉంటుందని శామీర్‌పేట విద్యుత్ ఏఈ సురేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డోమాస్, బిట్స్ కాలనీ, వ్యవసాయ పొలాలకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

● **మోమిన్‌పేట్:** తమకు భూమి అమ్మిన వారి పేర్లు ఆన్‌లైన్‌లో వచ్చాయంటూ దుర్గంచెరువు గ్రామానికి చెందిన బాధితులు కనకంటి నర్సింహులు, అమృతమ్మ కుమారుడు కనకంటి రమేశ్ గురువారం మోమిన్‌పేట్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసీల్దార్ మనోహరచక్రవర్తికి వినతి పత్రం అందజేశారు. 2015లో వంగేటి విశాలక్షి దగ్గర 1.14 గుంటల భూమిని కొనుగోలు చేయగా అప్పటి నుంచి అట్టి భూమిలో కబ్జాలో ఉన్నామని, ఆన్‌లైన్‌లో నమోదు చేయించగా ధరణిలో ఆ సర్వే నెంబర్లు కనిపించడంలేదని వాపోయారు.

క్రైం కార్నర్

మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో విద్యార్థి మృతి

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 8: మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో మొదటి సంవత్సరం ఇంటర్నల్ పరీక్ష రాస్తున్న విద్యార్థి మృతిచెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా, కనగల్ మండల్, తిమ్మనగూడెంకు చెందిన సైదులు కుమారుడు అరుణ్ కుమార్(19) మేడ్చల్ జిల్లా, మైసమ్మగూడలోని మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో బీఎస్సీ అగ్రికల్చర్ మొదటి సంవత్సరం చదువుతూ మల్లారెడ్డి క్యాంపస్‌లోనే ఉంటున్నాడు. గురువారం మధ్యాహ్నం మల్లారెడ్డి యూనివర్సిటీలోని 3వ అంతస్తులో నిర్వహిస్తున్న ఇంటర్నల్ పరీక్షలకు అరుణ్‌కుమార్ హాజరయ్యాడు. అయితే ఒక్కసారిగా పరీక్షా హాల్‌లోనే స్పృహతప్పి కిందపడిపోయాడు. గమనించిన తోటి విద్యార్థులు, అధ్యాపకులు గమనించి ఫిట్స్ వచ్చాయేమోనని తాళంచెయ్యి చేతిలో పెట్టినా, సీపీఆర్ చేసినా స్పందించకపోవడంతో అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అయితే అంబులెన్స్ సకాలంలో రాకపోవడంతో అరుణ్ కుమార్‌ను కారులోఆస్పత్రికి తీసుకొస్తుండగా మధ్యలో అంబులెన్స్ ఎదురైంది. కారులో నుంచి అరుణ్‌కుమార్‌ను అంబులెన్స్‌లోకి మార్చి సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తీసుకెళ్లాగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. అంబులెన్స్ ఆలస్యంగా రావడంతో అరుణ్‌కుమార్ మృతి చెందాడంటూ విద్యార్థులు యూనివర్సిటీ ఎదుటఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు విద్యార్థులకు సర్దిచెప్పి పంపించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేర విచారణ వేగవంతం చేయాలి: డీసీపీ



వివరాలు అడిగి తెలుసుకుంటున్న మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి

మూడుచింతలపల్లి, ఆగస్టు 8: నేర విచారణ వేగవంతం చేయాలని మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి అన్నారు. తూంకుంట మున్సిపాలిటీలో రాజీవ్ రహదారిపై ఉన్న కృష్ణ జువెల్లర్స్ షాపులో చోరీ జరిగిన విషయం తెలిసిందే. ఈ షాపును సీఐ శ్రీనాథ్‌తో కలిసి గురువారం డీసీపీ పరిశీలించారు. క్రైమ్ జరిగిన తీరు, షాప్ నిర్వహణ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా నేరస్తులను పట్టుకుని త్వరగా ఈ కేసు బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పేట్‌బషీర్‌బాగ్ ఏసీపీ రాములు, డీఐ నర్సింహరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ.. కేసు నమోదు

దౌల్తాబాద్, ఆగస్టు 8: మొహర్రం ఉత్సవాల్లో భాగంగా మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో ఇరువర్గాలు ఘర్షణకు సంబంధించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు. అట్టి సంఘటనలో ఎస్సీలను డప్పులు కొట్టకుండా అడ్డుకున్నారని గ్రామానికి చెందిన కనకపోల్ల అంజనేయులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అదే విధంగా గ్రామానికి చెందిన జగతి అశోక్, బొక్కయి అశోక్‌లు సామాజిక వర్గం పేరుతో దూషించారని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విమాన ఇంధనం దొంగిలించిన డ్రైవర్ అరెస్ట్

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 8: ట్యాంకర్ నుంచి విమాన ఇంధనం దొంగిలిస్తున్న ట్యాంకర్ డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సీఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధి అంకుషాపూర్‌లోని హెచ్‌పీసీఎల్ నుంచి ఏటీఎఫ్ (విమానంలో వాడే ఇంధనం) లోడ్‌తో ట్యాంకర్ (టీఎస్-06-యుబీ-4860) శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు బయల్దేరింది. ఆ వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ హెచ్‌పీసీఎల్ సమీపంలోని నిర్మానుష్య ప్రదేశానికి రాగానే ట్యాంకర్ నుంచి డబ్బాలో 15లీటర్ల ఏటీఎఫ్ ఇంధనాన్ని దొంగిలించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్ మహబూబ్‌నగర్ జిల్లా ఇర్విన్ మండలం, దిల్వర్‌ఖాన్‌పల్లికి చెందిన బావాజీ సైదులుగా గుర్తించారు. ఇంధనం డబ్బాతో పాటు ఐరన్‌రాడ్, పైపును స్వాధీనం చేసుకొని, నిందితున్ని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మద్యం మత్తులో డయల్ 100కు ఫోన్.. కేసు నమోదు

మోమిన్‌పేట్, ఆగస్టు 8: మద్యం మత్తులో డయల్ 100కు ఫోన్‌చేసి పోలీసుల సమయాన్ని వృథా చేసిన కేసారం గ్రామానికి చెందిన గుజ్జరి ప్రభాకర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అరవింద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. గతంలోనూ గుజ్జరి ప్రభాకర్‌పై కేసులు నమోదైనట్లు తెలిపారు. ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ బలరాం తదితరులు ఉన్నారు.

అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలి



మట్లాడుతున్న అధికారి ప్రదీప్‌కుమార్

బషీరాబాద్, ఆగస్టు 8: అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని వికారాబాద్ డీసీహెచ్ఎస్(జిల్లా కో-ఆర్డినేటర్ ఆరోగ్య సేవలు) అధికారి ప్రదీప్‌కుమార్ అన్నారు. బషీరాబాద్ సీహెచ్‌సీని గురువారం ఆయన సందర్శించారు. మూడు రోజుల కిందట అయోడిన్ లేదంటూ 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఓపీ విభాగంలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ప్రవీణ్‌గౌడ్‌తో రోజుకు ఎంతమంది చికిత్స కోసం ఆసుపత్రికి వస్తున్నారని అడిగారు. ఇన్‌పెషంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల బెడ్‌ల వద్దకు వెళ్లి వైద్యం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ల ఛాంబర్‌లోకి వెళ్లి ప్రవీణ్‌గౌడ్, అనాస్తియోలాజిస్ట్(మత్తు డాక్టర్) శ్రీధర్‌లతో ఆసుపత్రిలో ఏఏ మందులు అందుబాటులో ఉన్నాయని ఆరా తీశారు. కలెక్టర్‌కు నివేదించి సమకూరేలా చొరవ తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 8: మండలంలోని ఎదులాబాద్‌లో గురువారం ఘనంగా జరిగింది. గ్రామదేవతలైన నల్లపోచమ్మ, కట్టమైసమ్మ, బంగారు మైసమ్మ, పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. గ్రామదేవతల ఆలయాలను పందిళ్లతో, రంగురంగుల విద్యుద్దీపాలతో సుందరంగా ముస్తాబు చేసి భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ముదిరాజ్‌లు శివసత్తుల విన్యాసాలు, డప్పుచప్పుల మధ్య ఊరేగింపుగా వెళ్లి పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించారు.

పీఆర్‌సీ ఫిట్మెంట్ 50శాతం ప్రకటించాలి

వికారాబాద్, ఆగస్టు 8: ప్రభుత్వం పీఆర్‌సీ ఫిట్మెంట్ 50శాతం వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం డీఏలు ఇవ్వాలని పీఆర్‌టీయూటీజీ రాష్ట్ర అసిసోయేట్ అధ్యక్షుడు రమేష్ షిండే, రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరేశంలు డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పీఆర్‌టీయూటీఎస్ వికారాబాద్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి బాబ్యానాయక్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్, జిల్లా నాయకులు చక్రాల కేదార్ నాథ్, మహేందర్, ఇబ్రహీం, శ్రీనివాస్, నాయకులు సతీష్ కుమార్ పాల్గొన్నారు.

తాండూరు రూరల్: తాండూరు మండల పరిధిలోని పీఆర్టీయూ టీజీ మండల ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో అల్లాపూర్ యూపీఎస్, జినుగుర్తి జెడ్పీహెచ్ఎస్ , జినుగుర్తి పీఎస్, మల్కాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాకారం జైపాల్‌రెడ్డి, డి.రవికుమార్, మృత్యుంజయస్వామి, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు టీకా తప్పనిసరి

మేడ్చల్ టౌన్, ఆగస్టు 8: ఇళ్లల్లో సరదాగా పెంచుకునే పెంపెడు కుక్కలకు తప్పనిసరిగా యాంటీ రేబీస్ టీకాను వేయాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్ మద్దుల లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలో పెంపుడు కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, అమరం సరస్వతి, కమిషనర్ స్వామి, బీఆర్ఎస్ నాయకుడు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి హైదరాబాద్ ఎనిమల్ బర్త్ కంట్రోల్ యాంటీ రబీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.